**Report on**

# Water Supply and Wastewater Engineering – A Guest Lecture

**(25 October 2019)**

## Submitted by: Mr. Mahesh G B, Assistant Professor, Dept. of Civil Engineering

Dignitaries present:

- Dr. Ravi D. R., Environmental Officer, Karnataka State Pollution Control Board, Bengaluru.
- Dr. Ramprasad Rao, Dean (IIIC), MITS
- Dr. Dipankar Roy, Professor & Head, Department of Civil Engineering, MITS
- Mr. Mahesh G. B., Asst. Professor, Department of Civil Engineering, MITS

Participants: Engineering Students of MITS.

The Department of Civil Engineering organized a guest lecture "Water Supply and Wastewater Engineering" on 25th October 2019.

Programme Inauguration: Mr. Mahesh G. B. convener of this programme welcomed all the dignitaries, faculty and students to the programme and expressed his gratitude to the Management and Principal for giving permission and extending financial support to organize the programme.

Welcome speech: Dr. Dipankar Roy welcomed the Dean IIIC, teaching and non-teaching staff, students, press and media to the function.

Mr. Mahesh G. B., delivered his speech on the importance of Water and wastewater treatment for future sustainability. He briefed the Bio data of the Guest Dr. Ravi D. R. including his contributions to the Environment and Society, and urged students to discuss the topic in multidimensional view point of sustainable water.

Dr. Ramprasad Rao delivered his speech on the importance of the lecture in providing safe drinking water and environmental friendly sanitation to all the public. He instructed to students to discuss the issues and the solutions practiced in the field condition.

Dr. Ravi D. R., Started his lecture from 11.30 AM, he has interacted with the students and engaged the students in discussions about the past and present situation of water and wastewater treatment scenarios. The lecture was continued in the second half session up to 3.10 PM. The expert has offered our students to pursue internships and projects in collaboration with KSPCB.

Valedictory function: Finally, Mr. Mahesh G. B. proposed vote of thanks.

**Snapshots of the event**






# నీటి పరిరక్షణకు కృషి చేద్దాం

కురబలకోట, అక్టోబరు 25: నీటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కర్ణాటక కాలుష్య నియంత్ర మండలి పర్యావరణ అధికారి డీఆర్.రవి పేర్కొన్నారు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో 'వాటర్‌సప్లయ్ అండ్ వేస్ట్ వాటర్ ఇంజనీరింగ్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో నీరు ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో నీటి సమస్య నెలకొం దన్నారు. నీటిని శుద్ధి చేయడానికి అనేక రకాలైన పద్ధతులున్నాయన్నారు. పర్యావరణం కలుషితం కావడంతోనే విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. భూమిలో నీటి శాతాన్ని పెంచడానికి కృషి చేయాలన్నారు.



ప్రసంగిస్తున్న రిసోర్స్‌పర్సన్ రవి

నీటిని వృధా చేయవద్దన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, డీన్ రామ్‌ప్రసాద్, విభాగాధిపతి దీపాంకర్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# నీటి సంరక్షణ.. భవితకు రక్షణ

**అంగళ్లు (మదనపల్లె విద్యావిభాగం), న్యూస్‌టుడే :** నీటిని సంరక్షిస్తే... భవిష్యత్తును రక్షించినట్లేనని కర్ణాటక రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి డాక్టర్ డీఆర్ రవి అన్నారు. శుక్రవారం అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో "నీటి సరఫరా, వ్యర్థ జల నిర్వహణ" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి డాక్టర్ డీఆర్ రవి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన నీటి కొరత ఉందన్నారు. మురుగునీరు నుంచి వెలువడే ఘన వ్యర్థాలను, తుపాను జలాలను స్వచ్ఛమైన నీటిగా తయారు చేసే ప్రక్రియలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.హంపమ్మ, కళాశాల అసోసియేట్ డాక్టర్ రామప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన విద్యార్థులు

Date : 26/10/2019 EditionName : ANDHRA PRADESH( CHITTOOR, THAMBALLAPALLE ) PageNo : Page 02

# నీటి వనరుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**★ కర్నాటక కాలుష్య నియంత్రణ అధికారి డాక్టర్ రవి స్పష్టం**

మదనపల్లె, అక్టోబర్ 25: నీరు జీవితంలో అత్యంత క్లిష్టమైన అంశాలలో ఒకటని, ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన నీటికొరత ఉందని, నీటివనరులను పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యతని కర్నాటక రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ అధికారి డాక్టర్ డిఆర్ రవి అన్నారు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆధ్వర్యంలో వాటర్ సప్లై అండ్ వేస్ట్‌వాటర్ ఇంజనీరింగ్ అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రవి మాట్లాడుతూ మురుగు నీరు, పరిశ్రమల నుంచి వెలువడే ఘనవ్యర్థాలు స్వచ్ఛమైన నీటిని కలుషితం చేయడం, గృహాల నుంచి ఫ్లష్ టాయిలెట్లు, సింకులు, డిష్‌వర్లు, వాషింగ్ మిషన్లులు, బాత్‌టబ్‌ల నుంచి మురుగునీరు వెలువడుతుందని, ఈ మురుగునీటిని శుద్ధిచేయడానికి అవసరమైన భౌతిక, మౌళిక సదుపాయాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటడం ద్వారా పర్యావరణ, నీటికాలుష్యాన్ని తగ్గించి, భూమిలో నీటిశాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ హంపమ్మ, కళాశాల ఐఐఐసీ అసోసియేట్ డీన్ డాక్టర్ రాంప్రసాద్‌రావు, విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**మిట్స్‌లో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కర్నాటక కాలుష్యమండలి పర్యావరణ అధికారి డాక్టర్ రవి**